# నినాదం

నిఖార్సైన జర్నలిజం

హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, మెదక్ | సోమవారం, ఆగస్టు 17, 2026 | పేజీలు : 8


## పోచమ్మ దేవాలయం దగ్గర పరిశుభ్రత



**వెల్దుర్తి, ఆగస్టు 16 (నినాదం):** మాసాయిపేట మండల కేంద్రంలో జాతీయ రహదారి ప్రక్కన సర్వీస్ రోడ్లో శ్రీనివాస్ నగర్ కాలనీలో పోచమ్మ దేవాలయం దగ్గర పరిశుభ్రత గత మూడు రోజుల నుండి ఎస్సీ మాదిగలు పరిశుభ్రత చేస్తున్నారు ఈ సందర్భంగా ఎస్సీ మాదిగ పెద్దలు గత మూడు వారాల నుండి ఈనెల ఆగస్టు 20 తారీకు నాడు గురువారం రోజున పోచమ్మ తల్లికి బోనాలు తీయడం జరుగుతుందని మాదిగ పెద్దలు తీర్మానం చేసుకున్నారు అనంతరం ప్రతి ఒక్కరూ సాధ్యమైనంత వరకు దేవాలయమును పరిశుభ్రత చేయడంతో పాటు రంగులు వేయడం కూడా జరుగుతుందని తెలిపారు మూడు సంవత్సరాల తర్వాత పోచమ్మ గుడి రంగుల కలలతో అమ్మవారు ఉండే విధంగా ఖర్చులు పెరుగుతున్నాయిగ్రామంలో ఎవరైనా దాతలు ముందుకు వచ్చి పోచమ్మ దేవాలయం గురించి అమ్మవారి పేరు మీద గ్రామ పెద్దలకు తోసిన విరాళాలు మొక్కుబడులు చెల్లించుకోవాలంటున్నారు.

## ఆధ్యాత్మికతతో పాటు

# యువత భవిష్యత్తుపై ప్రత్యేక దృష్టి







**-వినాయక మండపం వద్ద భూమి పూజలో పాల్గొన్న రాఘవేందర్‌రెడ్డి**

**ఆమనగల్లు, ఆగస్టు 16(నినాదం):** కల్వకుర్తి నియోజకవర్గ పర్యటనలో భాగంగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ట టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి చంద్రాయణ్ పల్లి తండాలో పర్యటించారు. ఈ సందర్భంగా నూతనంగా నిర్మించనున్న వినాయక మండపానికి నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వినాయక మండపం తండా ప్రజలందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చే ఆధ్యాత్మిక కేంద్రంగా నిలుస్తుందని, విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలందరికీ సుఖసంతోషాలు, శాంతి, ఆరోగ్యం, అభివృద్ధి కలగాలని ఆకాంక్షించారు, మండపం నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇస్తూ,తండా ప్రజల అందరి సహకారంతో మండపం నిర్మాణం త్వరిత గతిన పూర్తి చేసుకొని అందుబాటులోకి తీసుకొద్దామని ఈ సందర్భంగా పేర్కొన్నారు, అనంతరం తండాలోని బుడియా బాబా ఇతర ఆలయాలను సందర్శించిన సుంకిరెడ్డి ఆలయాలు కేవలం ప్రార్థనా స్థలాలు మాత్రమే కాకుండా.. మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలను భావితరాలకు అందించే పవిత్ర కేంద్రాలని అన్నారు,తండాల్లోని ఆలయాల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తామని తెలిపారు.అనంతరం..తండాలోని నిరుద్యోగ యువతతో ముఖాముఖిగా మాట్లాడి వారి ఉద్యోగ ప్రయత్నాలు, అవసరాలను తెలుసుకున్నారు.గ్రామీణ యువతకు ఉచిత శిక్షణ, నైపుణ్యాభివృద్ధి, జాబ్ డ్రైవ్‌లు, ఉద్యోగ అవకాశాలను ఐక్యత ఫౌండేషన్ ద్వారా అందుబాటులోకి తీసుకువస్తున్నామని వివరించారు.ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేట్ రంగంలోనూ యువతకు అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని,యువత భవిష్యత్తుకు అండగా నిలవడమే తమ ప్రధాన లక్ష్యమని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలిపారు..ఈార్యక్రమంలో..మండపం అభివృద్ధి కమిటీ సభ్యులు సీనియర్ నాయకులు రాగ్యా నాయక్, రమేష్, గోపాల్, కుమార్,దేవ రాజ్,జగదీష్, మల్లేష్, రవి,సక్రు, చంద్రు, రూప్సింగ్, లాల్ కోటి, గోపి పాల్గొన్నారు.

### గౌరారం అంబేద్కర్ యువజన సంఘం

## నూతన అధ్యక్షుడిగా వెంకటాపురం శివ ఎన్నిక



**ఆమనగల్లు, ఆగస్టు 16(నినాదం):** ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని గౌరారం గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం మాజీ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నూతన అధ్యక్షుడిగా వెంకటాపురం శివ, ఉపాధ్యక్షుడిగా గోరటి రమేష్ ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శులుగా శెట్టిపల్లి వీరేష్, గోరటి మహేష్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు శివ మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను సాధించే దిశగా యువత ముందుకు సాగుతామని, గ్రామ అభివృద్ధికి పాటుపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

### నాగారం ఏఐ కిడ్స్ ఇంటర్నేషనల్ ప్రీస్కూల్‌లో

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**కీసర, ఆగస్టు 16, (నినాదం) :** ఘట్కేసర్ సర్కిల్, నాగారం డివిజన్ సాయిధరణి కాలనీలోని ఏ ఐ కిడ్స్ ఇంటర్నేషనల్ ప్రీస్కూల్ లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ దూపటి సురేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చిన్నారులు దేశభక్తి నినాదాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గీతాలతో ఆకట్టుకున్నారు. చిన్నారులు వివిధ దేశభక్తి వేషధారణల్లో పాల్గొని సందడి చేశారు. ఈ గణతంత్ర వేడుకల్లో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ దూపటి సురేష్ మాట్లాడుతూ, చిన్నారుల్లో చిన్ననాటి నుంచే దేశభక్తి, జాతీయ భావాలను పెంపొందించడం పాఠశాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. వేడుకల అనంతరం చిన్నారులకు మిఠాయిలు పంపిణీ చేశారు.

## కౌన్సిలర్ దావల్ గారి గోపాల్ రెడ్డికి ప్రతిష్ఠాత్మక జాతీయ సమైక్యత అవార్డు



**చేవెళ్ళ ఆగస్టు16( నినాదం):-**
స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ పామెన వార్డు కౌన్సిలర్ దావల్ గారి గోపాల్ రెడ్డికి ప్రతిష్ఠాత్మక "జాతీయ సమైక్యత అవార్డు" ఘనంగా ప్రదానం చేశారు. ప్రముఖ సినీ దర్శకులు రేలంగి నరసింహారావు, వందే భారత్ మూవీ డైరెక్టర్ కళారత్న మల్లం రమేష్, జాతీయ అవార్డు గ్రహీత సుద్దాల అశోక్ తేజ, వంశీ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు శిరోమణి డాక్టర్ వంశీ రామరాజు, ప్రముఖ సినీ నటులు పోలాప్రగడ జనార్దన్ రావు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత శ్రీ చొక్కాపు వెంకటరమణ తదితర ప్రముఖుల చేతుల మీదుగా గోపాల్ రెడ్డి ఈ అవార్డును అందుకున్నారు.ప్రజా సేవలో ముందుండే గోపాల్ రెడ్డికి జాతీయ స్థాయి గౌరవం దక్కడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

## ఓనం వేడుకల్లో ఎమ్మెల్యే కృష్ణారావు



**కూకట్ పల్లి, ఆగస్టు 16 (నినాదం) :**
ఫతేనగర్‌లోని తెలంగాణ గార్డెన్స్‌లో ఆదివారం మలయాళీ సోదరుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఓనం వేడుకల్లో కూకట్ పల్లి శాసన సభ్యులు మాధవరం కృష్ణారావు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మలయాళీ ప్రజలకు ఆయన ఘనంగా ఓనం శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు భిక్షపతి, కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

## తాటి చెట్టు నుంచి జారిపడి గీత కార్మికుడి మృతి



**కోదాడ /అనంతగిరి, ఆగస్టు 16 (నినాదం):**
అనంతగిరి మండలంలోని ఖానాపురం గ్రామానికి చెందిన గీత కార్మికుడు అలవాల సైదులు (43) తాటి చెట్టు నుంచి జారిపడి శనివారం మృతి చెందారు. గ్రామ శివారులోని చెరువు కట్ట సమీపంలో శనివారం కల్లు గీసేందుకు తాటి చెట్టు ఎక్కిన సైదులు ప్రమాదవశాత్తు జారిపడి తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య, పిల్లలు ఉన్నారు. కుటుంబ పోషణకు ఆయనే ఆధారం కావడంతో ఆయన ఆకస్మిక మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. సైదులు మృతితో ఖానాపురం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. గ్రామస్తులు, గీత కార్మిక సంఘాల నాయకులు కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

## సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన సుంకిరెడ్డి

**ఆమనగల్లు, ఆగస్టు 16(నినాదం):**
ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి గ్రామ సర్పంచ్ న్యాలపట్ల నరేందర్ రెడ్డి మాతృమూర్తి భారతమ్మ ఇటీవల మరణించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆకుతోటపల్లి గ్రామాన్ని సందర్శించి నరేందర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. భారతమ్మ మృతికి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ, మాతృవియోగం కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు.ఉప సర్పంచ్ శ్రీను,వార్డు సబ్యులు కృష్ణయ్య లతో పాటు మల్లేష్,ఎం.మల్లేష్ అశోక్, శివ,రాజశేఖర్, సురేందర్, సంతోష్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్ మున్సిపాలిటీలో ఘనంగా అటల్ బిహారీ వాజ్‌పేయి వర్ధంతి



**ఆమనగల్లు, ఆగస్టు 16(నినాదం):** ఆమనగల్లు మున్సిపాలిటీలో భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి గోరటి నరసింహతో పాటు పలువురు నాయకులు వాజ్‌పేయి దేశానికి అందించిన విశిష్ట సేవలను, సుపరిపాలనను స్మరించుకున్నారు. దేశ సేవలో ఆయన చూపిన మార్గం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తోటగిరి, చెక్కల లక్ష్మణ్, రవి రాథోడ్, నాటు శివ, సిరి తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### -వివాదాలు లేని భూములను

## 22 ఏ నుంచి తొలగిస్తాం



**చేవెళ్ల ఆగస్టు 16( నినాదం):-**
తెలంగాణ ప్రభుత్వం రిజిస్ట్రేషన్ల చట్టంలోని 22-ఏ నిషేధిత జాబితాలో పొరపాటున చేరిన, ఎలాంటి కోర్టు కేసులు వివాదాలు లేని ప్రైవేట్, పట్టా భూములను యుద్ధప్రాతిపదికన తొలగిస్తామని రైతులు ఆందోళన చెందవద్దని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం చేవెళ్ల తాసిల్దార్ కార్యాలయంలో 22ఏ పరిధిలో ఉన్న భూ రికార్డులను స్వయంగా పరిశీలించారు. అలాగే అధికారులను వివరాలు అడిగి తెలుసుకోవడంతో పాటు పలు సూచనలు చేశారు. ప్రభుత్వశీ ఆదేశాల మేరకు 22ఏ పరిధిలో ఉన్న వివాదాస్పద భూములను పరిశీలిస్తున్నట్లు చెప్పారు. 22ఏలో వివాదాస్పదంగా ఉన్న రెవెన్యూ భూముల క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు న్యాయం చేస్తామన్నారు. ఎవరు కూడా ఎ లాంటి ఆందోళన చెందవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఆర్డిఓ పార్థసింహారెడ్డి, చేవెళ్ల తాసిల్దార్ బి కృష్ణయ్య, రెవెన్యూ అధికారులు సిబ్బంది ఉన్నారు.

### సీఎం బ్రదర్ "తిరుపతిరెడ్డి "కి

## స్వాగతం పలికిన ఎమ్మెల్యే



**చేవెళ్ళ ఆగస్టు 16( నినాదం):-**
చేవెళ్లకు విచ్చేసిన ఎనుముల తిరుపతిరెడ్డికి శాసనసభ్యులు కాలె యాదయ్య, పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగి రెడ్డి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి గారిని సాదరంగా ఆహ్వానించి, శాలువాతో సత్కరించి ఆత్మీయంగా స్వాగతం పలికారు.అనంతరం చేవెళ్ల శాసనసభ్యులు కాలె యాదయ్య కలిసి ప్రగతి రిసార్ట్‌లో జరిగిన వివాహ వేడుకల్లో ఎనుముల తిరుపతిరెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు,ఈ కార్యక్రమంలో నాయకులు పడాల ప్రభాకర్, టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, మద్దెల చింటూ, మల్గారి మల్లారెడ్డి, అత్తెల్లి రవీందర్ రెడ్డి, మున్సిపల్ కో-ఆప్షన్ మెంబర్ ఫరీన్ ఖదీర్ పాషా, మాజీ డైరెక్టర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎంపీడీవో కార్యాలయంలో ప్రజావాణి



**అమరచింత, ఆగస్టు 16, (నినాదం):** అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం లో నేడు మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించే ఈ ప్రజావాణిలో ప్రజలు తమ ఫిర్యాదులను నేరుగా కార్యాలయంలో అందించాలని సూచించారు. ప్రజల అందించిన ఫిర్యాదు దరఖాస్తులను పరిశీలించి వారికి రసీదు ఇవ్వబడుతుందని ఎంపీడీవో తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే ఈ కార్యక్రమాన్ని మండల ప్రజలు ఉపయోగించుకోవాలని ఎంపీడీవో సూచించారు.

### వివేకానంద జూనియర్ డిగ్రీ కళాశాల

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం




**చేవెళ్ల ఆగస్టు 16( నినాదం):-**
వివేకానంద జూనియర్, డిగ్రీ కళాశాల 2003--08 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం చేవెళ్లలో ఆత్మీయంగా జరిగింది. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత విద్యార్థులంతా ఒకచోట కలుసుకుని పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ప్రముఖ విద్యావేత్తలు శ్రీశైలం, రామన్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదిగినప్పుడే గురువులకు నిజమైన గుర్తింపు లభిస్తుందని తెలిపారు. విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పిన అధ్యాపకులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అధ్యాపకులు శేఖర్, బ్రహ్మం, పున్నయ్య, వెంకట్, కామర్స్ శ్రీనివాస్, మనోహర్, వెంకన్న, టి.శ్రీనివాస్, తుల్జారాం, తెలుగు శ్రీనివాస్, ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు..

### కులమత భేదాలకు అతీతంగా..

## యువత రక్తదానం



**కోహెడ, ఆగస్టు 15 (నినాదం) :** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కోహెడలోని సీయోను ప్రార్థన మందిరం ఆధ్వ ర్యంలో ఉచిత రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాలకు చెందిన యువత కుల మత భేదాలకు అతీతంగా పెద్ద సంఖ్యలో హాజరై స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.ఈ సందర్భంగా సీయోను ప్రార్థన మందిరం పాస్టర్ ఇస్సాక్ మాట్లాడుతూ... యేసుక్రీస్తు సమస్త మానవాళి కోసం తన ప్రాణాన్ని అర్పించి ప్రేమకు ఆదర్శంగా నిలిచారని తెలిపారు. "నిన్నువలె నీ పొరుగువారిని ప్రేమించాలి" అనే ఆయన బోధనతో స్ఫూర్తి పొంది ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న ఎంతోమంది ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. యువత సేవా దృక్పథంతో ముందుకు సాగుతూ సమాజ సంక్షేమానికి తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు.రక్తదాన శిబిరానికి సహకరించిన జీవనధార బ్లడ్ బ్యాంక్ సిబ్బందికి, సీయోను ప్రార్థన మందిరం యువతకు, రక్తదానం చేసిన దాతలకు ఇస్సాక్ కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి సమాజానికి, దేశానికి సేవ చేయాలని ఆకాంక్షించారు.